ప్రభుత్వ ప్రాచ్యలిఖిత
గ్రంథాలయం మరియు పరిశోధనాలయం

# ప్రచురణల పట్టిక

# 2015




ఉస్మానియా విశ్వవిద్యాలయం పోలీస్ స్టేషన్ వెనుక,
ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణ,
హైదరాబాదు - 500 007.

Telephone - Fax : 040-27097709
E-mail : apgoml_director@rediffmail.com
Website : http://manuscriptslibrary.ap.nic.in

# ప్రాచ్యలిఖిత గ్రంథాలు - ప్రాధాన్యత

ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయం అంటే పూర్వకాలంలో వ్రాయబడిన వ్రాతప్రతులను కలిగిన సంస్థ. పరిశోధనాలయంలో, పరిశోధన అంటే వ్రాత ప్రతుల్లో నిక్షిప్తమై ఉన్న ఎన్నో అమూల్యమైన దాగివున్న విషయాలను చదివి, ఎత్తివ్రాసి, పరిష్కరించి పుస్తకరూపంలో తీసుకురావటం. మొదట్లో నేటిమాదిరిగా వ్రాయటానికి కాగితముగాని, కంప్యూటర్‌గాని ఉండేదికాదు. ఆ కాలంలో వ్రాసింది ఎవరోకాదు మన పూర్వీకులే. ఆ కాలంలో మొదట్లో కొండరాళ్ళమీద, బండరాళ్ళమీద వ్రాయటం ప్రారంభించారు. ఒకరకంగా వాటిని శాసనాలు అంటారు. శాసనాలకు నిలయాలు "ఆర్కియాలజీ మ్యూజియములు". ఆ తరువాత సమకాలీన సామాజిక పరిస్థితుల నేపథ్యంలో బంకమన్ను బిళ్ళలపైన, లోహములపైన, జంతు చర్మములపైన, చెక్కపలకలు, బోర్డులపైన, చెట్టుబెరళ్ళపైన, తాటిఆకులపైన, ఏనుగుదంతాలమీద, వస్త్రములమీద, వెదురుబొంగులపైన, కాగితపు చుట్టల ఆకారాల్లో, కాగితముపైన వ్రాయబడటం జరిగింది.

వ్రాతప్రతుల్లో లేని విషయం అంటూ ఏదీ ఉండదు. 'కాదేదీ కవితకనర్హం' అన్న శ్రీశ్రీ నినాదాన్ని పురస్కరించుకుని అన్నివిషయాలు వ్రాతప్రతుల్లో లభ్యమవుతాయి. మనపూర్వులు మనకన్నా ఎంతో మేధావులు. వారు కనిపెట్టిన, తెలుసుకున్న ఎన్నో విషయాలను భావితరాలకు అందజేయాలన్న తపనతో ప్రాచీన వ్రాతప్రతుల్లో వ్రాసి నిక్షిప్తం చేశారు. వ్రాతప్రతులు ఏఏ భాషల్లో, ఏఏ లిపుల్లో ఉంటాయన్న విషయం పరిశీలిస్తే, పరిశోధిస్తే ఎన్నో విషయాలు తెలుస్తాయి. వ్రాతప్రతులనేవి భారతీయ భాషల్లోనూ, పాశ్చాత్య భాషల్లోనూ కలవు. భారతీయ భాషలనగా ఆర్య మరియు ద్రావిడ భాషలు. ఆర్య భాషలంటే సంస్కృతం, హిందీ, గుజరాతి, మరాఠి, బెంగాలీ మొదలగు భాషలు. ద్రావిడ భాషలంటే తెలుగు, తమిళం, కన్నడం, మళయాళం మొదలగు భాషలు. పాశ్చాత్య భాషలనగా ఉర్దూ, అరబిక్, పర్షియన్ మొదలగు భాషలు. మన భారతీయ భాషలన్నీ ఎడమ నుండి కుడికి వ్రాయటం జరుగుతుంది. కాని పాశ్చాత్య భాషల్లో కుడి నుండి ఎడమకు వ్రాయటం జరుగుతుంది. మన భారతీయ భాషలకు మూల లిపి బ్రహ్మచే ఉత్పన్నమయిన 'బ్రాహ్మి' లిపి. పాశ్చాత్య లేదా విదేశీ భాషలకు మూల లిపి 'ఖరోష్ఠి'.

వ్రాతప్రతులనేవి ఎక్కువగా ఏ భాషలో ఉంటాయి? అని ప్రశ్నించుకుని చూస్తే, సంస్కృత భాషలో ఎక్కువగా ఉంటాయి. కాకపోతే సంస్కృతం ఎక్కువగా దేవనాగరి లిపిలో వ్రాయబడినది. అయినప్పటికీ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల్లో తెలుగు లిపిలో, కర్నాటకలో కన్నడ లిపిలో, తమిళనాడులో తమిళ, గ్రంథ లిపుల్లోను, కేరళలో మళయాళం లిపిలోనూ సంస్కృత వ్రాతప్రతులు లభిస్తాయి. మిగతా అన్ని ప్రాంతాల్లో సంస్కృత వ్రాతప్రతులు

దేవనాగరి లిపిలో ఉన్నప్పటికీ సంస్కృత భాష, లిపిపై ప్రాంతీయ భాషల ప్రభావం ఎంతో ఉంటుంది.

## సంస్థ పరిచయం:

1891లో స్థాపించబడిన ఆసఫియా లైబ్రరీ, ఆ తర్వాత 'స్టేట్ సెంట్రల్ లైబ్రరీ'గా రూపొందింది. ఇది హైదరాబాద్ స్టేట్‌లోని ముద్రిత, అముద్రిత గ్రంథాలను సేకరించింది. అయితే అన్నిరకాల రాతప్రతులతో కూడిన ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం 1967లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం స్థాపించింది. ఇది 1975లో పరిశోధన బాధ్యతలను కూడా చేపట్టడంతో ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయంగా స్థిరపడి, ప్రత్యేక డైరెక్టరేటుగా తన ప్రత్యేకతను చాటుకుంటూ వచ్చింది. రాష్ట్రప్రభుత్వం, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉమ్మడి కృషివల్ల స్వంత భవనం నిర్మితమయింది.

మన ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం మరియు పరిశోధనాలయంలో 16 భాషల్లో దాదాపుగా 24 వేల వ్రాతప్రతులు కలవు. తాళపత్రాలు, కాగితపు వ్రాతప్రతులు, కాగితపు చుట్టలు, జంతుచర్మాలు, వస్త్రములపైన వ్రాయబడిన వ్రాతప్రతులు కలవు. తెలుగులో 22 విషయములపై, సంస్కృతంలో 38 విషయాలపై, ఉర్దూ, అరబిక్ మరియు పర్షియన్ భాషల్లో 47 విషయాలపై ఎన్నో అరుదైన వ్రాతప్రతులు కలవు. సంస్థలోని కొన్ని అరుదైన వ్రాతప్రతులను పరిశీలిస్తే :

- తెలుగు వారి ప్రప్రథమ మహామహోపాధ్యాయులు శ్రీ పరవస్తు వేంకట రంగనాథాచార్యులు గారు 1859 నుండి 1873 వరకు ఒక్క చేతిమీదగా వ్రాసిన లక్ష పుటల మహా గ్రంథం "లఘుశబ్దార్థసర్వస్వం". ఈ గ్రంథం 159 విభాగాలుగా విభజింపబడి ఉన్నది.
- కాగితపు చుట్ట ఆకారంలో, బొమ్మలతో ప్రారంభింపబడి దాదాపుగా 3 అంగుళాల పరిమాణంలో ఉన్నటువంటి "భగవద్గీత" సంస్థలో ఉన్న అరుదైన అతిచిన్న వ్రాతప్రతి.
- సంస్థలో ఉన్న మరో అతిచిన్న తాళపత్రం "కీర్తనలు-పాటలు". ఈ తాళపత్రం కూడా 3 అంగుళాల పరిమాణంలో కలదు.
- హిందీ భాషలో జాతీయ రచయిత శ్రీ రామ్‌ధారీ సింహ్ దినకర్ గారిచే వ్రాయబడిన "సంస్కృతి కే ఛార్ అధ్యాయ్" అన్న పుస్తకాన్ని తెలుగు భాషలో శ్రీ కొణిదెన జానకిరామయ్య గారు "సాంస్కృతిక సోపానములు" అన్న పేరుతో అనువదించారు. దీనిలో మన భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి ప్రస్తావన (పీఠిక) ఒక ప్రత్యేకతను కలిగి ఉంది.

- ప్రవక్త మహమ్మద్ చెప్పిన వైద్యవిధానం గురించి పర్షియన్ విభాగంలో "టిబ్బె మహమూద్ షాహీ" (క్రీ.శ. 8వ శతాబ్దం) అనే గ్రంథం సంస్థలో ఉంది. ఈ గ్రంథం ప్రపంచంలో మరెక్కడా లేదని పరిశోధకులు భావిస్తున్నారు.
- జింక చర్మంపై వ్రాసిన "హోలి ఖురాన్" వ్రాతప్రతితో పాటు క్రీ.శ. 1247 లో వ్రాసిన పవిత్ర ఖురాన్ ప్రతి సంస్థ గ్రంథాలయంలో ఉంది. ఖుతుబ్‌షాహీ వంశానికి చెందిన మహమ్మద్ ఖుతుబ్‌షా మరియు మొగల్ వంశానికి చెందిన మహమ్మద్‌షా చక్రవర్తుల రాజముద్రలు ఈ ఖురాన్ ప్రతి మీద ఉన్నాయి.
- సంస్థలో ఉన్న "Muqthoger-ul-Kofi" 1027 A.D. (417 H) మరియు "Kitab Al Muqthrah Foonun" 1472 A.D., అనే అరుదైన గ్రంథాలు చాలా ప్రాచీనమైనవి.
- సంస్థలో 1984 నుండి 1990 వరకు తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో వెలువడిన 'విజ్ఞాన సరస్వతి' పత్రికలలో ఎందరో మహానుభావులచే అరుదైన వ్రాతప్రతులపై వ్యాసాలు వ్రాయబడి ప్రచురింపబడి ఉన్నాయి.

## సంస్థ విధులు:

- ఈ గ్రంథాలయంలోని అరుదైన వ్రాతప్రతులను సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే వాటిని నిపుణుల సమక్షంలో ఎంపిక చేసి, అవసరమనుకున్న వాటిని కాపీ చేసి, పరిష్కరించి ప్రచురించటం. అదేవిధంగా సంస్థ అతిముఖ్యమైన విధులలో ఒకటి 'వివరణాత్మక సూచికలను తయారు చేయటం'.
- పాఠశాలల్లో, కళాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో వ్రాతప్రతులపై అవగాహన సదస్సులు మరియు వ్రాతప్రతుల ప్రదర్శనను ఏర్పాటు చేయటం, సర్వేలు జరపటం, వ్రాతప్రతులను సంరక్షించటం లాంటివి సంస్థలో చేపట్టే కార్యక్రమాలు. ఇంతేకాకుండా ఎక్కడెక్కడ నుండో వచ్చే పరిశోధకులకు, ఔత్సాహికులకు తగు సూచనలు-సలహాలు యివ్వటం, అధ్యయనం చేయటానికి వచ్చిన వాళ్ళకు అవసరమగు వ్రాతప్రతులను అందజేయటం లాంటివి సంస్థలో నిరంతరం జరిగే కార్యక్రమాలు.
- తెలుగు, సంస్కృత మరియు మాతృభాషా దినోత్సవాలను జరపటం. నిపుణ స్రవంతి ఉపన్యాసపరంపరలో భాగంగా నిపుణులతో, మేధావులతో విభిన్నమైన విషయాలపై ప్రసంగ కార్యక్రమాలను ఏర్పాటు చేయటం.
- ప్రాంతీయ, జాతీయ సదస్సులను నిర్వహించటం. చుట్టుప్రక్కల ఉన్న సంస్థల సహాయ సహకారాలతో సంయుక్త కార్యక్రమాలను నిర్వహించటం.
- ప్రతి ఆరు నెలలకొకసారి "విజ్ఞాన సరస్వతి" పత్రికను ప్రచురించటం.

# ప్రచురిత పుస్తకముల వివరములు, ధరలు

**(తెలుగు, సంస్కృతం, హిందీ మరియు ఇంగ్లీషు పుస్తకములు)**

| క్ర. సం. | పుస్తకము | రచయిత | ధర |
|---|---|---|---|
| 1. | సీతా కల్యాణము (యక్షగాన నాటకము) (1971) | శ్రీ శాహ మహారాజు<br>సం. డా॥ దివాకర్ల వేంకటావధాని | 10/- |
| 2. | శృంగార పదములు (తెలుగు పదకవిత) (1972) | సం. పి. సీతాపతి,<br>కె. వెంకటేశ్వరరావు | 12/- |
| 3. | ఇందుమతీ పరిణయము (1972) | తెనాలి రామభద్ర కవి<br>సం.డా॥ దివాకర్ల వేంకటావధాని | 12/- |
| 4. | శ్రీ గీత గోవిందము, గీత శంకరము (1972) | శ్రీ జయదేవకవి,<br>పంచరత్నకవి అనంతనారాయణ<br>సం. మంచాల జగన్నాథరావు | 10/- |
| 5. | శ్రీ విరూపాక్ష-శ్రీరామ తామ్రశాసనము (క్రీ.శ. 1576-1644) విజయనగర సామ్రాజ్యం అరవీటి వంశ చరిత్ర(1973) | డా॥ వద్దమూడి గోపాలకృష్ణయ్య | 100/- |
| 6. | వైకృత చంద్రికా (1975) (ఆన్ధ్ర సిద్ధాన్త కౌముదీ) | మంచెళ్ళ వాసుదేవ కవి<br>యన్.సి.యస్. వేంకటాచార్యులు | 60/- |
| 7. | నారదీయ పురాణము(1976) | అల్లాడు నరసింహ కవి | 130/- |
| 8. | కవి చింతామణి (1982) | వెల్లంకి తాతంభట్ట<br>సం. రావూరి దొరస్వామిశర్మ | 50/- |
| 9. | తెలుగు కాగితపు వ్రాతప్రతుల పట్టిక | డా॥ కె.వి. రామశాస్త్రి | 30/- |
| 10. | ఉదయనోదయము (వనమాలి విలాసము) (1983) | నార్న సూరన<br>సం. డా॥ బి. అరుణకుమారి | 200/- |
| 11. | ఆర్ష కుటుంబము (1983) | వాసిరెడ్డి దుర్గాసదాశివేశ్వర ప్రసాద్ | 70/- |
| 12. | అలంకార మకరందః (1985) | రాజశేఖర సుధీ | 60/- |
| 13. | తారకబ్రహ్మ రాజీయము (1985) | చింతలపూడి ఎల్లనార్య<br>సం. అక్కిరాజు వేంకటేశ్వరశర్మ | 60/- |
| 14. | వజ్రగిరి నరసింహ శతకము రామరాజ వతంస శతకము (1986) | అసకనూరి రంగధామకవి<br>కొటికలపూడి కోదండరామకవి<br>సం. కోడూరి విఠల్‌రెడ్డి | 25/- |

| | | | |
|---|---|---|---|
| 15. | భార్గవ పురాణము (1986) | బహిరి పామనాయక<br>సం. తిరుమల రామచంద్ర | 120/- |
| 16. | యోగసక్తా పరిణయము (1986) | మద్దిపట్ల అప్పనశాస్త్రి<br>కొట్ర వేంకటరామకవి<br>సం. కపిలవాయి లింగమూర్తి | 90/- |
| 17. | తెలుగు వ్రాతప్రతుల<br>వివరణాత్మక సూచిక<br>**Vol.I** - కావ్యములు (1986) | సంపాదకులు :<br>వి.వి.యల్. నరసింహారావు | 80/- |
| 18. | తెలుగు వ్రాతప్రతుల<br>వివరణాత్మక సూచిక<br>**Vol.II** - కావ్యములు (1986) | సంపాదకులు :<br>వి.వి.యల్. నరసింహారావు | 80/- |
| 19. | తెలుగు వ్రాతప్రతుల<br>వివరణాత్మక సూచిక<br>**Vol.III** - కావ్యములు (1988) | సంపాదకులు :<br>వి.వి.యల్. నరసింహారావు | 50/- |
| 20. | సారస్వత త్రిలింగ శబ్దానుశాసనం<br>(1990) | మండవ లక్ష్మీనృసింహకవి<br>డా॥ అంబడిపూడి నాగభూషణం | 270/- |
| 21. | విజ్ఞాన సరస్వతి **(15 Vol.)**<br>**(each copy)** | జర్నల్ | 25/- |
| 22. | గౌతమ బుద్ధుని జీవితము<br>(ద్విపద కావ్యం) (2006) | దూసి రామమూర్తి శాస్త్రి | 40/- |
| 23. | గోండీ భారతం (2006) | ముని పంతులు<br>సం. మరింగంటి కృష్ణమాచార్య | 40/- |
| 24. | శ్రీకృష్ణ శతానందీయము<br>(2006) | ఆసూరి మరింగంటి<br>వెంకట నరసింహాచార్యులు<br>సం. డా॥ శ్రీరంగాచార్య | 50/- |
| 25. | అనుభవ వైద్యం (2006)<br>(సిద్ధక్రియారత్నాకరము) | వంకాయల నరసింహం | 40/- |
| 26. | అకారాది అమర నిఘంటువు<br>(సంస్కృతము-తెలుగు) (అ నుండి<br>ఘూ వరకు) మొదటి భాగము (2007) | శ్రీ కొత్తపల్లి సుందరరామయ్య<br>సం. ప్రొ॥ రవ్వా శ్రీహరి | 150/- |

| | | | |
|---|---|---|---|
| 27. | రస నిఘంటువు (2007) | వైద్య పమ్మి సత్యనారాయణ శాస్త్రి | 30/- |
| 28. | ఆరు అముద్రిత శతకములు (2007) | సేకర్త : కపిలవాయి లింగమూర్తి | 35/- |
| 29. | శ్రీ వాసరా జ్ఞాన సరస్వతీ క్షేత్ర మహాత్మ్యమ్ (2008) | శేషాచల సూరి | 70/- |
| 30. | సజీవ సంప్రదాయంగా వేమన | స.వెం. రమేశ్ | 20/- |
| 31. | దేశీ గేయ స్రవంతి (2008) (అముద్రిత జానపద గేయాలు) | సంపాదకులు : డా॥ రావి ప్రేమలత | 60/- |
| 32. | వీరశైవాచార సంగ్రహము (2008) | శివరామరాజు సం. బి. రామరాజు | 60/- |
| 33. | సురవరం ప్రతాపరెడ్డిగారి సన్నిధికి (2008) | సంపాదకులు : డా॥ జి. మనోజ | 100/- |
| 34. | అలనాటి సాహిత్య విమర్శ (అముద్రిత గ్రంథచింతామణి పత్రిక (1885–1904) నుండి ఎంపిక చేసిన వ్యాసాలు) (2008) | సంపాదకులు : డా॥ కాళిదాసు పురుషోత్తం డా॥ మాచవోలు శివరామప్రసాద్ | 95/- |
| 35. | ద్విపద భాగవతం (2009) | తరిగొండ వేంగమాంబ సం. గోపీకృష్ణ | 100/- |
| 36. | స్త్రీ చాతుర్య నాటకము (2009) | బూరుగుపల్లి వెంకటనరసయ్య పంతులు సం. డా॥ పి. సుబ్బారావు | 50/- |
| 37. | కలిమహిమ నాటకము (2009) | బూరుగుపల్లి వెంకటనరసయ్య పంతులు సం. డా॥ పి. సుబ్బారావు | 50/- |
| 38. | తెలంగాణా వైతాళికుడు (2009) | గోపీకృష్ణ సం. అమ్మంగి వేణుగోపాల్ | 70/- |
| 39. | పొరుగు తెలుగు (2008) | స.వెం.రమేశ్ సం. సామల రమేశ్‌బాబు | 40/- |
| 40. | బంజారా మౌఖిక కథలు (2009) | సం. డా॥ జె. రాజారాం | 100/- |
| 41. | జూపల్లివారి వంశావళి (2009) | బిరుదురాజు పాపరాజు సం. డా॥ బి. రామరాజు | 60/- |

| | | | |
|---|---|---|---|
| 42. | సురవరం దస్తూరి (2010) | సం. సుంకిరెడ్డి నారాయణరెడ్డి | 120/- |
| 43. | శకుంతలా పరిణయము (2009) | రేవుణూరి వేంకటార్యుడు<br>సం. గోపీకృష్ణ | 100/- |
| 44. | వేమన దారిలో... (2009) | వ్యాఖ్యానం. డా॥ ఎ.కె. ప్రభాకర్<br>డా॥ కె. శ్రీనివాస్ | 50/- |
| 45. | తెలుగు వ్రాతప్రతుల పట్టిక (2009)<br>(అక్షరక్రమ విషయ విభాగ సహితంగా) | సం. డా॥ పి. సుబ్బారావు | 100/- |
| 46. | సంస్కృత లిఖిత గ్రంథముల పట్టిక<br>**(Vol. II)** (2009) | సం. టి. అరుణ | 100/- |
| 47. | తెలుగు వ్రాతప్రతుల వివరణాత్మక<br>సూచిక **(Vol. IV)** (2010) | సం. డా॥ పి. సుబ్బారావు | 140/- |
| 48. | తెలుగు వ్రాతప్రతుల వివరణాత్మక<br>సూచిక **(Vol. V)** (2010) | సం. డా॥ పి. సుబ్బారావు | 130/- |
| 49. | సంస్కృత లిఖిత గ్రంథముల పట్టిక<br>**(Vol. I)** (2010) | సం. టి. అరుణ | 150/- |
| 50. | అకారాది అమర నిఘంటువు<br>(రెండవభాగం) (2011) | సం. ప్రొ॥ రవ్వా శ్రీహరి | 220/- |
| 51. | గ్రంథ పరిష్కరణ శాస్త్రం (2011) | ఆచార్య ఆర్వీయస్ సుందరం | 90/- |
| 52. | నల్లగొండ జిల్లా బంజారా మౌఖిక<br>కథలు (2011) | సం. డా॥ సిల్మానాయక్ | 100/- |
| 53. | తెలుగులిపి-ఆవిర్భావ వికాసాలు<br>(క్రీ.పూ. 3 శ. నుండి క్రీ.శ. 16 శ. వరకు)<br>(2012) | తెలుగుసేత:<br>డా॥ అమ్మంగి వేణుగోపాల్<br>మూలం : డా॥ పి.వి. పరబ్రహ్మశాస్త్రి,<br>డా॥ ఎన్.ఎస్. రామచంద్రమూర్తి | 100/- |
| 54. | కృష్ణాజిల్లా చరిత్ర (2012) | మానికొండ సత్యనారాయణ శాస్త్రి | 120/- |
| 55. | బసవ కల్యాణము<br>(యక్షగానము) (2012) | అనుమొద సన్యాసి కవి | 50/- |
| 56. | సమాసవాదః (సంస్కృతం)<br>(2012) | శ్రీమాన్ జయరామ | 30/- |

| | | | |
|---|---|---|---|
| 57. | లఘుశబ్దేందుశేఖరః (2012) | వ్యాఖ్యాత : శ్రీలక్ష్మీనృసింహ | 140/- |
| 58. | సంస్కృతి- నాలుగు అధ్యాయాలు (2012) | తెలుగు అనువాదం : శ్రీ కొణిదెన జానకిరామయ్య | 440/- |
| 59. | అకారాది అమర నిఘంటువు (మూడవభాగం) (2012) | సం. ప్రొ॥ రవ్వా శ్రీహరి | 160/- |
| 60. | పదములు (2012) | సం. శ్రీమాన్ కొమాండూరి శేషాద్రి | 85/- |
| 61. | ఆంధ్రాష్టపదులు (2012) | శ్రీ ఓగిరాల వేంకటరత్నదాసు | 70/- |
| 62. | ఆంధ్రకావ్యార్ణవోడుపము(2012) | శ్రీ పున్నన | 55/- |
| 63. | అహోబలపండితీయము (2013) | శ్రీ అహోబలపతి | 370/- |
| 64. | శేషధర్మములు (2013) | శ్రీఅల్లంరాజు సుబ్రహ్మణ్యకవి | 285/- |
| 65. | శ్రీశివగీతా (2013) | శ్రీ శంకరానంద భారతి | 235/- |
| 66. | పాణినీయధాతుపాఠకారికాః (2013) | ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు | 60/- |
| 67. | విజ్ఞాన సరస్వతి (డిసెంబర్, 2013) | జర్నల్ | 175/- |
| 68. | విజ్ఞాన సరస్వతి (జూన్, 2014) | జర్నల్ | 120/- |
| 69. | అష్టాక్షరీకృతులు (2014) | డా॥ పుట్టపర్తి నారాయణాచార్యులు | 335/- |
| 70. | వైద్యవిజ్ఞాన సంగ్రహః (2014) | శ్రీ తాతా సూర్యనారాయణ | 290/- |
| 71. | నయమంజరీ (2014) | శ్రీ వేంకటరామశాస్త్రి | 105/- |
| 72. | శ్రీ మహాభారత విలాసము (జంగంకథ) (2014) | శ్రీ కోటాదాసు | 40/- |
| 73. | అద్వైతసిద్ధాంతరహస్యము (2015) | శ్రీమత్ దెందుకూరి నృసింహశాస్త్రి | 135/- |
| 74. | మీమాంసాన్యాయప్రకాశము (2015) | శ్రీ ఆపదేవుడు | 140/- |
| 75. | ఖలకర్ణవిషాయణము (2015) | శ్రీ పన్నాల బ్రహ్మయ్యశాస్త్రి | 140/- |
| 76. | విజ్ఞాన సరస్వతి (డిసెంబర్, 2014) | జర్నల్ | 50/- |
| 77. | గేయకవితలు (2015) | డా॥ పి.బి. శ్రీనివాస్ | 140/- |
| 78. | జగదేకప్రతాపచరిత్ర (2015) | శ్రీ రొబ్బి వీరభద్రకవి | 60/- |

## HINDI

| | | | |
|---|---|---|---|
| 79. | Radha Vamsidhar Vilas Natak (Hindi Play) | Sri Shajee Maharaj Bhonsle | 10/- |
| 80. | Nahush Natak (Hindi Play) (1985) | Giridhari Das | 45/- |
| 81. | Suraj Puran (2007) | Edited : Dr. Sheela Misra | 80/- |

## ENGLISH

| | | | |
|---|---|---|---|
| 82. | Enugula Veeraswamy's Journal (Kasiyatra Charitra) (1973) | Komaleswarapuram Pillai<br>Translated by : P. Sitapati, V. Purushottam | 60/- |
| 83. | Hand Book of APGOML&RI | --- | 10/- |
| 84. | Diaries of Gurajada (2009) | Ed: P. Gopalakrishna | 100/- |
| 85. | Telugu Script Origin and Evolution (2009) (Bound Edition Printed in Multicolour on Art Paper) | Dr. P.V. Parabrahma Sastry<br>Dr. N.S.Ramachandra Murthy | 350/- |

***---------------: Contact and Postal Address :---------------***


**DIRECTOR,**
**GOVERNMENT ORIENTAL MANUSCRIPTS**
**LIBRARY AND RESEARCH INSTITUTE**
Behind O.U. Police Station, Osmania University Campus,
Hyderabad - 500 007.
Phone / Fax : 040-27097709.
E-mail : apgoml_director@rediffmail.com

Book-Post

To,

_______________

_______________

_______________

*If undelivered please return to:*

**Government Oriental Manuscripts Library and Research Institute**
Behind O.U. Police Station,
Osmania University Campus,
Hyderabad - 500007. Ph : 040-27097709